ఊర్మిళ నిద్ర

— సింహప్రసాద్



"ఊర్మిళా దేవి నిద్ర" పాటని మా అమ్మమ్మ చాలా చక్కగా శ్రావ్యంగా పాడేది. పేరంటానికెళ్ళిన ప్రతిచోటా అమ్మలక్కలు అడగటం అలస్యం, వెంటనే పాడేసేది. మా అమ్మ కూడా పాడేదిగాని, తనకి పాటంతా రాదు. నాలుగైదు చరణాలు పాడేదంతే. నాకు అసలు పాడటమే రాదు. కానీ, ఫాటని ఎంతో శ్రద్ధగా ఇష్టంగా వినేదాన్ని.

★ ★ ★

శార్వరి గారితో నా పెళ్ళి చాలా చిత్రంగా జరిగిందని చెప్పాలి.

మాది పెద్ద పల్లెటూరు. మండలాఫీసు పెట్టడంతో ఇప్పుడిప్పుడే చిన్న టౌన్‌గా ఎదుగుతోంది.

ఒక పెళ్లిలో శార్వరిగారు నన్ను చూశార్ట. పట్టు లంగా కట్టుకుని ఓణి ధరించి కాళ్ళకి వెండిపట్టాలతో చెవులకి జూకాలతో ఎంతో చలాకీగా తిరుగుతూ కన్పించానట.

నా గురించి వాకబు చేయగా బీరకాయపీచు బంధుత్వం వుందని తెలిసిందిట. వెంటనే ఒక బంధువు ద్వారా కబురంపారు.

"యుక్తా! నువ్వు చాలా అదృష్టవంతురాలివమ్మా నిన్ను వెదుక్కుంటూ ఫస్ట్‌క్లాసైన సంబంధం వచ్చింది" ఎంతో సంబరపడుతూ చెప్పారు నాన్న.

అప్పుడు డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నాను. పెళ్ళైతే చదువుకి మంగళం పాడించే స్తారన్పించి ఏడుపొచ్చింది.

"డిగ్రీ చేతికొచ్చేదాకా పెళ్ళి చేసుకోను." అన్నాను.

"అల్లుడొచ్చేదాకా అమావాస్య అగుతుందా చెప్పు. ముద్దొచ్చినప్పుడే చంకెక్కాలి, పైగా కోరి వచ్చిన సంబంధాన్ని కాదనెలా అనగలం చెప్పు. ఎలాంటి వంకా పెట్టలేని సంబంధమమ్మా."

"అబ్బాయి ఏం చేస్తున్నాడేవిటి" అమ్మ ఆరా తీసింది.

"ఇంజనీరే. ఏదో కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. కట్నమాశ ఎక్కువగా లేదు. కాళ్ళ చెప్పులరిగేలా తిరిగినా ఇంతకంటే మంచి సంబంధం తేలేను."

"తేలేకపోతే పోనీలే. నేను పెళ్ళే చేసుకోను." అన్నాను ఉక్రోషంగా.

"చాల్లేగాని నువ్వుండు చెబుతా. అబ్బాయి ఎలా వుంటాడో ఏమిటో మనమ్మాయి చూడొద్దూ..." అంది అమ్మ.

"ఈడుజోడు బాగుంటుందిట. అమ్మాయి అబ్బాయికి నచ్చేక ఇక అమ్మాయి అబ్బాయిని చూసి చేసేదేవిటి. మిగతామాటలు మాట్లాడి ముహూర్తం పెట్టుకురావడానికి మంచి రోజు చూసుకువెళ్తాం" అన్నారు నాన్న.

"చదువయ్యేదాకా పెళ్ళి వూసెత్తొద్దు నాన్నా" అర్థింపుగా అన్నాను.

"అంతా చదువుకున్న పిల్ల కావాలంటున్నారని చదివిస్తున్నాం అంతేగాని, ఈ చదువులూ సంధ్యలూ మనింటా వంటా వున్నాయా చెప్పు. అన్నివిధాలాఎంతో మంచి సంబంధం నిజం చెప్పాలంటే అలాంటి సంబంధం తేగల తాహతు నాకు లేదు. అయినా వెదుక్కుంటూ వచ్చిందంటే ఇదంతా మన అదృష్టం. నామాట కాదనకు తల్లీ."

ఏదో చెప్పాలి, ఎంతో చెప్పాలని పెనుగులాడాను. కానీ, నాన్న దీన మొఖం చూసి మూగబోయాను.

ఇంట్లో పెళ్లి పనులు మొదలుపెట్టేశారు.

"కాబోయే నీ మొగుడెలా వుంటాడే? నీకు నచ్చాడా?" అని స్నేహితులు గుచ్చి గుచ్చి అడిగారు. అతడి ఫోటో సైతం చూళ్ళేదని చెప్పలేక, పాడిగా నవ్వి వూరుకున్నాను.

పెళ్లిలో కూడా శార్వరి గార్ని సరిగ్గా చూళ్ళేక పోయాను. ఎప్పుడైనా కాస్తంత తలపైకెత్తితే బాలు తోడు పెళ్ళి కూతురైన మా పిన్ని నా తలని చేత్తో వంచేసింది.

అక్కడికి మెడలు నొప్పిగా వున్నాయని గొణిగాను. "ఆడపిల్ల అన్నాక అన్నీ ఓర్చుకోవడం

- నేర్చుకోవాలి'' అంది.

గదిలో పాలగ్లాసుతో అడుగు పెట్టిన అయిదు నిమిషాలకి సిగ్గుతెరల్ని తొలగించి ఆయన్ని చూశాను.

ఎంతో బాగా



అనిపించారు.

నాకు తెలీయకుండానే నిట్టూర్చాను. ఈడుజోడు బాగుందని బంధు మిత్రులు చెప్పుకోవడంలో ఎంతో నిజముందని పించింది.

''కమాన్ యుక్తా. కూర్చో...''

నా చేయి పట్టుకొని మంచం మీద తన కెదురుగా కూర్చోబెట్టారు. నా తనువంతా తీగలు సవరించిన వీణయయ్యింది. సిగ్గుల మొగ్గనై సరస సంభాషణ వినడానికి చెవులు రిక్కించాను.

కాని, ఆయన సరసంగా మాట్లాడలేదు. అలా అని వివరంగానూ మాట్లాడలేదు. నా గురించి గాని, మా భవిష్యత్తు గురించిగానీ, వీసమెత్తు మాట్లాడలేదు.

మాట్లాడినదంతా తన గురించే, తన చదువు గురించే, ఉద్యోగం గురించే, ఉద్యోగంలో సోపానాలు అధిరోహించడం గురించే!

శోభనపు గది ముచ్చట్లు గురించి విన్నది వేరు, చదివింది వేరు, సినిమాల్లో చూసింది వేరు. వాటికి, ఈ ప్రత్యక్షానుభవానికీ పొంతనలేదసలు.

తన కలల గురించి చెప్పేక మౌనశ్రోతగా నేనంతా విన్నాక నన్ను అక్కున చేర్చుకున్నారు. కడలికెరటమై నన్ను ఉక్కిరిబిక్కిరి చేసేశారు. పది నిమిషాల తర్వాత గుర్రు పెట్టి నిద్రపోయారు.

మూడురాత్రులూ కొంచెం అటుఇటుగా అలాగే జరిగింది.

పగలైనా మాటలు కలపాలని టీ వంకనో, టిఫిన్ వంకనో గదిలో కెళ్లానుగాని, ఆయన లావుపాటి కంప్యూటర్ పుస్తకాల్లోంచి తల ఎత్తేవారుకాదు!

మూడు నిద్రలయ్యాక వెళ్ళిపోడానికి తయారయ్యారు.

'రెండు మూడురోజుల్లో మిమ్మల్ని తీసుకు రావడానికి వస్తాను అల్లుడుగారూ'' అన్నారు నాన్న.

''వద్దొద్దు. ఆఫీసులో చాలా పనివుంది ప్రాజెక్టువర్కు నావల్ల మధ్యలో ఆగటం నాకిష్టం లేదు. మీరే మంచి రోజు చూసి యుక్తని కాపురానికి తీసుకొచ్చి దిగ బెట్టండి.''

''అచ్చటా ముచ్చటా తీరనేలేదు. మూడో నెలలో పంపిస్తాం.'' అంది అమ్మ తలుపు చాటునుంచి.

''మీ ఇష్టం. నాకు రావడం కుదర్దు మరి.''

ఆయనకి కోపం వచ్చిందేమోనని నాన్న కంగారు పడిపోయారు. ''అలాగే అల్లుడుగారూ అమ్మాయిని నెలలోనే కాపురానికి పంపిస్తాం.''

''దట్స్‌గుడ్'' అనేసి వెళ్ళిపోయారు.

వెళ్ళేముందు నావంక చూస్తారనీ, చిర్నవ్వు వరమిస్తారనీ ఆశించిన నాకు నిరాశే ఎదురయ్యింది.

మరి పదిరోజులకు అత్తవారింట అడుగు పెట్టాను.

అత్తమామలు నన్నెంతో ఆదరంగా ఆహ్వానించారు. అపురూపంగా చూశారు.

మావగారు రిటైర్డ్ యమ్మార్వో. ఇంట్లో లేని ఫర్నీచర్ లేదు. స్వంత పల్లెలో కొంత పొలం కూడా వుంది. మావారి జీతమెంతో తెలీదుగానీ, అది కూడా పెద్ద మొత్తమే అయ్యుంటుందనీ నా నమ్మకం.

వంటపనీ, ఇంటిపనీ నేనే చేసేదాన్ని. అత్తగారు సాయం వచ్చేది. మావగారు బజార్నుంచి సరుకులవీ తెచ్చేవారు.

ఒక్కమాటలో చెప్పాలంటే నా కాపురం సజావుగా సాగిపోతోంది. కాని, నాకే ఏదో అశాంతిగా వుంది. అసంతృప్తిగా వుంది.

లేవడం, వండటం, పెట్టడం, తినడం, నిద్రపోవడం - అంతా రొటీన్. ఆఫీసులోనే కాదు ఇంట్లో కూడా కంప్యూటర్‌ని వదలరాయన. నిజం చెప్పాలంటే ఆయన నాతో కాదు దానితోనే కాపురం చేస్తున్నారని చెప్పాలి. సినిమాకో, షికారుకో వెళదామంటే ఏవో సాకులు చెప్పేవారు. 'కొత్త ప్రోగ్రాం నేర్చుకుంటున్నాననీ, కొత్త ప్రాజెక్టు ప్రారంభించాననీ అదనీ ఇదనీ చెబుతూండేవారు.

మరీ బ్రతిమాల్తేనో నిష్కార మాడితేనో అయిష్టంగా నేను కోరిన చోటుకి తీసుకెళ్ళేవారు. ఆ

మాత్రానికే ఎంతో పొంగిపోయేదాన్ని.

"నీ కిక్కడంతా బాగానే వుంటోంది కదా!" ఏమైనా కావలిస్తే అమ్మనడిగి డబ్బు తీసుకుని కొనుక్కో."

"బోరు కొడితే పుట్టింటి కెళ్ళు."

"సాఫ్ట్‌వేర్ రంగంలో మరింత సాధించాలి. అందుకెంతో కష్టపడక తప్పదు. నన్నర్థం చేసుకో." ఇవి తప్ప మరో మాటేదీ వచ్చేది కాదాయన నోటి నుంచి!

ఈ యాంత్రిక జీవితం రోతగా వుందనీ మళ్ళీ కాలేజీలో చేరతాననీ చెప్పాలని ఎన్నోసార్లు ఆవేశ పడ్డాను గాని, ఆయన్ని చూసి చప్పబడి పోయేదాన్ని. ఇంకొద్ది రోజుల్లో నన్ను అర్థం చేసుకుంటార్లే, మారిపోతార్లే అనుకుంటూ సరిపెట్టుకునేదాన్ని.

ఒకరోజున చేటంత మొహం చేసుకుని వచ్చారాయన. వస్తూనే నన్ను గిరగిరా తిప్పేశారు.

"ఐగాటిట్" అంటూ పిడికిళి బిగించి మరీ బిగ్గరగా చెప్పారు.

"ఏవైందండీ. లాటరీ ఏవన్నా తగిలిందా?" అనడిగాను.

"లాటరీగీటరీ చోడోయార్. డాలర్లపంట పంట పండబోతోంది...."

"నాకేం అర్థం కావట్లేదు...."

నా నెత్తిమీద చిన్నగా మొట్టి, "పిచ్చీ, నాకు అమెరికా ఛాన్స్ వచ్చింది" అన్నారు.

ఇంతలో గుడికెళ్ళిన అత్తమామ లొచ్చారు.

"మమ్మీ...డాడీ...గుడ్‌న్యూస్. సత్యం కంప్యూటర్స్ వాళ్ళు నన్ను సెలక్ట్ చేసుకున్నారు. కాంట్రాక్టు మీద అమెరికా పంపిస్తున్నారు. నాలుగేళ్ళు కాంట్రాక్ట్. ట్వంటీ డాలర్స్ పర్ హవర్. అంటే టూ లేక్స్ పర్ మంత్. ఫ్లయిట్ చార్జీలవీ వాళ్ళవే." పరమానందంగా చెప్పేవారాయన.

అభినందనలతో ముంచెత్తేశారిద్దరూ.

నాకు చెప్పలేనంత ఆనందం కలిగింది. ఆయన్తో బాటు నేనూ అమెరికాని చూస్తానన్న భావన కలిగి ఎంతో ఎక్సైంటింగ్ ఫీలయ్యాను. సున్ని వుండలు తెచ్చి అందరి నోళ్ళూ తీపి చేశాను.

ఆ రాత్రి మెల్లగా ఆయన దగ్గరకి చేరి "పాపం అత్తయ్యా మావయ్యా ఒంటరిగా వుండలేరు. వాళ్ళని కూడా మనతో తీసుకెళ్దామండీ" అన్నాను గోముగా.

వింతగా చూశారాయన "నిన్ను తీసుకెళ్తున్నానని నే నెప్పుడైనా చెప్పేనా?"

"వూహూ. నేనే..."

'అమ్మ'యితే ఆగిపోవాలా?



జూహీ చావ్లాకి ప్రమోషనొచ్చింది. తల్లి అయ్యింది. చాలా మంది ఫ్రెండ్స్ అడుగుతున్నారు. మీరు తల్లి అయ్యారు కదా.... ఇప్పటితో ఏక్టింగ్ ఆపేస్తారా? అని. అసలు 'అమ్మ'యితే ఆగిపోవాలా? గతంలో డింపిల్ కపాడియా ఆగిపోయిందా? షర్మిలాటాగూర్ ఆగిపోయిందా? సుచిత్రాసేన్ ఆగిపోయిందా? నేను మాత్రం ఎందుకాగిపోవాలి? అయితే నా బేబీ కోసం నాక్కావల్సినంత టైము స్పేర్ చేస్తాను. మిగతా టైము ప్రొఫెషనల్‌గా స్పేర్ చేస్తాను అంటోంది జుహీ.

- సాయిరాం

"సారీ యుక్తా. ప్రస్తుతం నేనొక్కడ్నే వెళతాను. ప్రస్తుతమే కాదులే తర్వాత కూడా నిన్ను తీసుకెళ్ళటం కుదర్దు. ఐ వాంట్ టు ఎచీవ్ సోమచ్. ఒక్కడ్నే అయితే బోల్డు టైముంటుంది. జస్ట్ ఫోర్ ఇయర్స్. ఆ తర్వాత ఇక్కడికొచ్చి స్వంతంగా సాఫ్ట్‌వేర్ కంపెనీ ఫ్లోట్ చేస్తాను..."

నా ఒంట్లోని శక్తినంతా ఎవరో ఒక్కసారిగా హరింపచేసినట్టుగా అయిపోయాను.

"నాలుగేళ్ళు మీరు లేకుండా..."

"సిల్లీ. నాలుగేళ్ళంటే నథింగ్. అరబ్ కంట్రీస్‌కి వెళ్ళిన వాళ్ళెతే పదేళ్ళ దాకా రావట్లేదు తెలుసా?"

"మీరు వెళ్ళకపోతేనేం. ఇక్కడంతా బాగానే వుందికదా. ఆఫీసరుద్యోగం. చక్కని జీతం..."

"ఇది జీతమా? ఇది జీవితమా? ట్రాష్. నీకెలా చెప్పాలో తెలీటంలేదు. ఐవాంటు టు బికమ్ సమ్‌థింగ్ ఇన్ లైఫ్. అందుకే ఈ తపన, ఈ తపస్సు. జస్ట్ ఫోర్ ఇయర్స్‌లో టూ ఆర్ త్రీ క్రోర్స్ సంపాదించుకొస్తాను. మన లైఫ్ నువ్వు కళ్ళు తిరిగిపడేంతగా మారి పోతుంది. చూస్తుండు."

ఆయన కళ్ళలోని మెరుపులు చూస్తూ నా కన్నీళ్ళని నీళ్ళు కళ్ళలోనే అదిమేసుకున్నాను.

ఆయనెక్కిన విమానం ఆకాశంలో, దూసుకు పోయింది.

గడియారంలోని ముల్లులా టిక్కుటిక్కు మంటూ గడుస్తోంది కాలం.

ఏమీ తోచదు. ఏం చేయాలో తెలీదు. ఏదైనా చెయ్యాలన్నా ఆసక్తి వుండదు. అత్తమామలు, అమ్మానాన్నలు వారితోడిదే లోకమైపోయింది నాకు.

నా రెక్కలు కత్తిరింపబడినట్టూ నా ప్రపంచాన్ని కుదించినట్టు అన్పించసాగింది.

"నాకింట్లో ఏమీ తోచటంలేదు అత్తయ్యా! కాలేజీలో చేరి డిగ్రీ పూర్తి చేస్తాను." అన్నానో రోజున.

"పెళ్ళైనదానివి. కాలేజీకెళ్తావా!" బుగ్గలు నొక్కుకుందావిడ.

తప్పేముందత్తయ్యా. పెళ్ళైన వాళ్ళు ఉద్యోగాలు చెయ్యడం లేదూ?"

"అబ్బాయి కలాటివి ఇష్టం వుండవు. ఇంచక్కా చీరకట్టుకుని పూలు పెట్టుకుని ఇంట్లో మహా లక్ష్మిలా వుండటమే అబ్బాయికిష్టం. అందుకనేగా ఏరికోరి నిన్ను చేసుకున్నాడు!"

"ఆయనిక్కడ వుండి వుంటే అలాగే వుండేదాన్ని కదా అత్తయ్యా."

"ఏమోనమ్మా. అదేదో మీ ఆయన్ని నువ్వే అడుగు." అనేసిందావిడ.

అవాళ అంతా కలిసి భోంచేస్తోంటే మావగారు క్లాసు తీసుకున్నారు.

భారతనారి ఎలా వుండాలి, ఎలా మసలాలి కట్టుబాట్లని సాంప్రదాయాన్ని ఎలా గౌరవించాలి. అంటూ చెప్పుకొచ్చారు.

కేవలం కాలేజీకెళతా నన్నందుకేనా ఇన్ని పాఠాలు చెబుతున్నారని విస్తుబోయాను.

అయినా వెనుకంజ వేయదలచలేదు.

అమెరికా నుంచి ఆయన ఫోన్ చెయ్యగానే నా అభిలాష గురించి చెప్పేను.

"ఇప్పుడు నువ్వు చదివి ఏ ఉద్ధరించాలి చెప్పు? హేపీగా టీ.వీ. చూస్తూ గడిపెయ్యి. జస్ట్ ఫోర్ ఇయర్స్‌లో వచ్చేస్తాగా. అప్పుడే మూడు నెలలు తగ్గిపోయాయి కూడా."

"ఇరిజనీరయ్యుండి కూడా మీరెన్నో కంప్యూటర్ కోర్సులు చదవట్లేదా చెప్పండి. నేను చదివితే తప్పేంటి?"

"అదికాదు యుక్తా. పోనీ ఇంటి దగ్గరుండి ఏ డిస్టంట్ ఎడ్యుకేషన్ సెంటర్ ద్వారానో డిగ్రీ చెయ్యి."

"వూహూ. నేను కాలేజీలో చేరతాను."

మరేమనుకున్నారో ఏమో వెంటనే లైన్ కట్ చేశారు.

ఒక వారం రోజులపాటు ఎటూ తేల్చుకోలేక చివరికి గుంజాటన పడ్డాను. కడికి కాలేజీలో జాయినవ్వ డానికే నిశ్చయించుకున్నాను. ఇవాళ గాకపోయినా రేపైనా నా విజ్ఞాన తృష్ణని మెచ్చుకు తీరతారని నా విశ్వాసం!

మా అత్త మామలు మొఖాలు మాత్రం వెలవెల బోయాయి. ఆయన కూడా ఒక నెల రోజుల్దాకా నాతో ఫోన్లో మాట్లాడలేదు. తర్వాత నుంచెన్నో జాగ్రత్తలు చెప్పడం మొదలెట్టారు.

కాలేజీ జీవితం సిటీ వాతావరణం కొత్త స్నేహాలు విస్తృతమైన ఆలోచనా పరిధి - నాలో చాలా మార్పులు తీసుకొచ్చాయి.

టూ వీలర్ మీద కాలేజీ కెళ్తున్నాను. ఎక్కువగా చుడీదార్ ధరిస్తున్నాను. స్నేహితుల్తో కలిసి సినిమాలకీ ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లకీ, లైబ్రరీకీ వెళ్తున్నాను. సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాను.

డిగ్రీ ఫస్ట్ క్లాసుతో పాసయ్యాను.

"ఇంక సరిపెట్టేసి ఇంటి పట్టున వుండు." అంది అత్తయ్య.

"ఇంట్లో కూర్చునేం చేస్తానత్తయ్యా. ఎం.ఏలో చేర్తాను."

ఇంతింత కళ్ళతో చూసిందావిడ. "నీ పద్దతులూ, నీ తిరుగుళ్ళూ అబ్బాయికి నచ్చవు."

"మీరు భలేవారత్తయ్యా. అమెరికాలో నాలుగే ళ్ళుండొచ్చే మీ అబ్బాయికి నచ్చేలా ఆయన మెచ్చేలా వుండొద్దా చెప్పండి."

"వాడికి ఫాషన్లు ఇష్టం వుండవు."

"నేను కొంచెం మోడ్రన్‌గా వుంటున్నానేమో గాని, అతిగా వుండటం లేదు కదా. చాలా మంది కన్నా నేనెంతో బెటర్. ఆ సంగతి మీకు తెలుసు."

"నాకు తెలిస్తే ఏం లాభంలే తల్లీ. తెలియాల్సిన వాడికి తెలియాలి."

ఆవిడ ఆయనకేం చెప్పిందో గాని, మర్నాడు ఫోన్లో చాలా కోపంగా మాట్లాడారు. చదువూ సంధ్యలూ కట్టిబెట్టి ఇంట్లో కూర్చోమన్నారు. గడవదాటొద్దన్నారు. అంతా ఇల్లే స్వర్గమని మురిసిపోతూంటారు, నువ్వేంటి చదువూ గిదువూ అంటావని విసుక్కున్నారు. నేను నిరుత్సాహ పడలేదు.

ఎం.ఏ సోషియాలజి చదవాలని చాలా ఆసక్తిగా వుందనీ ట్రైంపాస్‌గా కూడా వుంటుందనీ చెప్పేను.

"ఉద్యోగం చెయ్యాలనుందా?" సూటిగా అడిగారు.

"అహహా. మీరొచ్చేవరకూ గోళ్ళు గిల్లుకుంటూ కూర్చునేకన్నా నాలెడ్జి పెంచుకుంటే మంచిదికదా. రోజూ మీరెందరో అమెరికా అమ్మాయిల్ని చూస్తుం టారు. వారితో పోల్చుకుంటే నేను మీకు దిష్టి బొమ్మలా కన్పించకూడదు కదా!"

"సరిసరే, ఎక్కువగా ఇంట్లో వుండి అమ్మా నాన్నల్ని కనిపెట్టుకునుండు. వాళ్ళని నొప్పించకు సుమా. నేనెచ్చేవరకూ వాళ్ళని సంతోషంగా వుంచాల్సిన బాధ్యత నీది."

"ఆ విషయంలో ఎలాంటి లోటు రానివ్వనని హామీ ఇస్తున్నాను. ఇక ఎం.ఏ.లో చేరొచ్చుకదా."

"లక్ష్మణ రేఖని దాటకూడదు సుమా.",

"నేనెందుకు దాటతాను?!"

"అహా. అబ్బే. వూరికే అంటున్నానంతే...."

ఎం.ఏ.లో చేరాను. నా చదువు అత్తయ్య మావయ్యలకి బొత్తిగా ఇష్టంలేదు. సూటిపోటి మాటలు విసిరేవారు. తమ మాట వినటం లేదని బంధువుల దగ్గర వాపోయేవారు. ఒక్కోసారి మావగారు యూనివర్శిటీకొచ్చి నా గురించి ఆరా తీసేవారు.

ఎంతో సహనంగా అన్నీ భరిస్తూ అంతా సహిస్తూ ఎం.ఏ పూర్తి చేశాను. గోల్డ్‌మెడల్ వచ్చేసరికి నాలో ఆత్మవిశ్వాసం రెట్టింపయ్యింది.

కొండంత సంబరంతో ఆయనకి గోల్డ్‌మెడల్ వార్త చెప్పాను. ముక్తసరిగా కంగ్రాట్స్ చెప్పారు.

అమ్మా నాన్నలకి నచ్చేవిధంగా వుండమన్నారు. వారికేకాదు ఆయనకీ నా చదువు ఇష్టంలేదని గ్రహించి మరి రెట్టించలేదు.

ఐ.ఏ.ఎస్. కి ప్రిపేర్‌అవుతూ ఒక స్నేహితురాలు నా సాయం కోరింది. నోట్సు తయారుచేసిస్తూ కోచింగ్ ఇస్తుంటే నేనుకూడా ఎందుకురాయకూడ దన్పించింది.

ఇంట్లో చెప్పకుండానే అప్లై చేశాను. చేశాక ప్రిలిమ్స్ పాసవ్వాలని దీక్షగా చదివాను. నా స్నేహితురాలు తప్పిందిగానీ, నేను పాసయ్యాను. దాంతో ఎలాగైనా ఐ.ఏ.ఎస్. అవ్వాలన్న కసి పెరిగింది.

రోజుకు పదిహేను గంటలు చదవసాగాను.

ఏం చదువుతున్నావంటూ ఇంట్లో ఆరా ఎక్కువయ్యింది. మరి దాచలేక చెప్పేశాను.

"ఆడపిల్లవి. నీవల్లకాదు. ఢిల్లీలో కోచింగు తీసుకున్నవాళ్ళే డింకీలు కొట్టి తిరిగొస్తున్నారు. ఐ.ఏ.ఎస్. అంటే మాటలు కాదు. తిన్నది అరక్క గానీ, ఎందుకొచ్చిన రంధి ఇదంతా?!" అన్నారు మావయ్య.

నేను జవాబివ్వలేదు. మరో గంట ఎక్కువగా చదవటం మొదలెట్టాను. నేనాశించినట్టే ఫైనల్స్ సునాయాసంగా పాసయ్యాను.

మావయ్య నిలువుగుడ్లేసి చూస్తుండిపోయారు.

ఇంటర్వ్యూ కోసం ఢిల్లీ వెళ్తానన్నాను.

స్పెషాలిటీ

రేసులో ఎంతమంది హీరోలూ.... ఎంతమంది హీరోయిన్లూ వున్నా బాలయ్య స్టైల్ మాత్రం విభిన్నంగా వుంటుంది. అసలు రేసులోనే లేనంటాడు... ఎవరితోనూ సంబంధం లేదంటాడు షూటింగ్ కూడా తనకిష్టమయిన విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో మాత్రం జరగాలంటాడు. విజయనగరం మీద అతి మక్కువంటాడు. తన చిన్నతనం నుంచీ... మహారాజ వైభవం చవిచూడ్డమేకాదు. రాజస మన్నా రాచరికపు టలవాట్లన్నా తగని మక్కువ. అందుకే సినిమాల్లో సందర్భం అంటూ కలసి వస్తే రాజుల వేష ధారణకి మక్కువ చూపు తాడు బాలకృష్ణ సక్సెస్‌లు వచ్చినా ఫెయి ల్యూర్స్ వచ్చినా తన భుజాన వేసుకోవడమో... ఎవరినెత్తిమీదో రుద్దడమో లాంటివి చెయ్యడు. అదే బాలయ్య స్పెషాలిటీ.

- సాయిరాం

అవుననిగాని, కాదనిగాని జవాబివ్వలేదు. అమ్మా నాన్నలు మాత్రం వచ్చారు. సంబరంగా వార్త చెప్పేను.

"అల్లుడిగారి కిష్టంలేదుట. ఇంతవరకూ చదివింది చాలుగాని ఇంక సరిపెట్టేసెయ్ తల్లీ." అన్నారు నాన్న.

"నువ్వు బుద్దిగా కాపురం చేసుకుంటే చాలు ఊళ్ళేలక్కర్లేదు." అంది అమ్మ.

"అదేంటమ్మా. నేను కలెక్టరైతే మీకు గొప్ప కాదు?"

"మాకు గొప్పే. కాని, అల్లుడి గారికిష్టం లేనప్పుడు..."

"ఆయన ఇష్టపడతారమ్మా. ప్రతి వాళ్ళూ జీవితంలో ఏదో సాధించాలంటారాయన. కోట్లు సంపాదించడం ఆయన లక్ష్యం. అది ఆయన సాధించారు. కలెక్టర్ని పదిమందికి సాయపడాలన్నది, నేనేమిటో ఋజువుజేసుకోవాలన్నది నా లక్ష్యం. ఇందులో తప్పేముందమ్మా." కన్విన్స్ చెయ్యడానికి ప్రయత్నిస్తూ అన్నాను.

"తప్పొప్పులు నీ దృష్టితో కాదమ్మా, నీ భర్త దృష్టితో చూడాలి. అతడు చెప్పిందే ఒప్పు. అదే నీకు వేదం. నేనింతగా ఎందుకు చెబుతున్నానో విను. మాకు మాట తేవద్దు."

అమ్మా నాన్న వెళ్ళిపోయారు.

నాలో పట్టుదల పెరిగింది. ఒంటరిగానే ఢిల్లీ వెళ్ళి వచ్చాను.

అత్తామామలు నాతో మాట్టాడటం మానేశారు.

గడువుకన్నా ముందుగా హఠాత్తుగా వూడి పడ్డారు శార్వరి.

నావంక ఆశ్చర్యంగా చూసారు. అపనమ్మకంగా చూసారు.

"నువ్వు నా యుక్తవంటే నమ్మకం కుదరట్లేదు."

మీలో కూడా చాలా మార్పొచ్చింది. రంగొచ్చారు. వయస్సు తగ్గినట్టు కన్పిస్తున్నారు..."

"నేనేదో నాలుగేళ్ళు లేనంత మాత్రాన నువ్వింతగా మారిపోవాలా?"

"నేనేం మారలేదండీ. నేనెప్పటికీ మీ యుక్తనే."

"కాదు. ఒకనాటి యుక్తలోని అందం అణుకువ అమాయకత్వం ముగ్ధత్వం ఏమీ లేవిప్పుడు."

"మీరు మారలేదా ఏమిటి?" ఆయన మాటల్ని సరదాగా తీసుకుంటూ నవ్వేను.

"నేను మగాడ్ని. ఎలాగైనా మారొచ్చు. నువ్వు మాత్రం మారకూడదు.

"నేనేం పాపం చేశాను?"

"పాపమా శాపమా అన్నది కాదు ప్రశ్న. లక్ష్మణుడు నాలుగేళ్ళు కాదు పద్నాలుగేళ్ళ పాటు అరణ్య వాసానికెళ్తే అతడి భార్య ఊర్మిళ ఏం చేసిందో తెలుసా? భర్తకు లేని సుఖం, సంతోషం, రాజభోగం ఏమీ తన కక్కర్లేదని చెప్పి అతడు తిరిగొచ్చేదాకా నిద్రలో మునిగిపోయింది. పతివ్రత అంటే ఆమెనే చెప్పుకోవాలి."

"ఇది త్రేతా యుగం కాదు శ్రీవారూ." అంటూ మాట మళ్ళించేశాను గాని, ఆయన మాటలు నా గుండెల్లో ముళ్ళలా గుచ్చుకోవడం మాన్లేదు.

ఒక వారం రోజులపాటు ఎంతో సరదాగా వున్నారు. అన్నిచోట్లకి తిప్పారు. బంగారు నగలు కొనిచ్చారు.

"ఇంకొక్క మూడు నెలల్లో నా కాంట్రాక్టు పూర్తవుతుంది. ఆ తర్వాత ఇంకెప్పటికీ మనం కలిసే వుండొచ్చు." అన్నారు.

ఆ మర్నాడే ఆయన తిరుగు ప్రయాణం పచ్చళ్ళూ, తినుబండారాలు తయారు చెయ్యడంలో మునిగిపోయాం నేనూ అత్తయ్యా.

"ఇవాళ్టి పేపరు చూళ్ళేదండీ ఎక్కడ పెట్టేరూ..." పనయ్యాక అడిగాను.

"ఎక్కడో వుంటుందిలే. ముందు నా బ్యాగ్‌లు సర్దు."

ఆయన అదోలా వున్నారు. కారణం అడిగినా చప్పలేదు.

ఇంతలో పత్రికా విలేఖర్లూ, టి.వీ.వారూ వచ్చారు. ఐ.ఏ.ఎస్.కి సెలక్టయ్యానని చెప్పి అభినందనలు గుప్పించారు. పేపరెందుకు మాయమైందో అర్థమై శార్వరి వంక చూడగా తలదించుకున్నారు.

అంతా వెళ్ళేక అన్నారు. "ట్రైనింగ్‌కంటూ నువ్వు ఎక్కడికో వెళ్ళడం నాకిష్టంలేదు. అసలునువ్వు ఉద్యోగం చెయ్యడమే ఇష్టంలేదు. మనక్కావల్సినంత డబ్బుంది యుక్తా."

" డబ్బుకోసం కాదు నేనేమిటో ఋజువు చేసుకోవాలని..."

"కొన్నాళ్ళు చేసి మానేస్తాల్లెండి."

"నేను తిరిగొచ్చేసరికి నువ్వు ట్రైనింగ్‌లో వుంటావు. నీకోసం ఎదురు చూస్తూ కూర్చోవడం నాతరం కాదు."

"మీకోసం నాలుగేళ్ళు నేను చూళ్ళేదూ?"

"నేను మగాణ్ణి."

"కావచ్చు. కానీ, మీరూ మనిషే కదా. భార్యా భర్తలు ఆజన్మాంత స్నేహితులంటారు కదా."

"వాదన అనవసరం. నీకు కలెక్టర్ హోదా ముఖ్యమో, భార్య స్థానం ముఖ్యమో ఏదో ఒకటి తేల్చుకో..."

సాలోచనగా చూసాను. మగమహారాజులా తలెగరేశాడు శార్వరి. మెల్లగా అన్నాను - "ఆడది అందునా పెళ్ళైనఆడది ఎదగకూడదు, ఎగరకూడదు. అసలామెకి రెక్కలుండకూడదు. ఒకవేళ రెక్కలు మొలిస్తే వాటిని నిర్దాక్షిణ్యంగా కత్తిరించేసుకోవాలి. మొగుడికీ ఇంటికీ అంకితమైపోవాలి. నాలుగ్గోడలే సరిహద్దులనుకోవాలి. అంతే తప్ప ఆమెకో బ్రతుకూ, కెరీరూ, ప్రపంచమూ వుండకూడదు. అంతేకదూ? మీ ఉద్దేశం అదేకదూ? సారీ!"

అవే శార్వారితో నేను మాట్లాడిన ఆఖరి మాటలు!

నాకిప్పుడు ఊర్మిళ నిద్ర పాటంటే అసహ్యం ❀

హీరో 'ఫ్యూచర్?'



'కహోనా ప్యార్‌హై' చిత్రంతో దేశవ్యాప్తంగా సంచలనం లేవదీసిన హీరో హృతిక్.... ,తాజాగా ఆలోచనలో పడ్డాడు. ఆలోచనలో వడేముందు కాంట్రావర్సీలో పడ్డాడు.

ఆరుకోట్లు, పది కోట్లు ఆవర్లు ఇచ్చిన ప్రొడ్యుసర్లు ఇప్పుడు ఆల్‌దిబెస్ట్ చెప్తున్నారు.

తండ్రి రాకేష్ రోషన్ కళాతపస్వి విశ్వనాధ్‌గారుగాని డేట్స్ ఇస్తే హృత్రిక్ వస్ట్ ప్రిపరెన్స్ కే.వీ.కే అంటున్నాడు

ఇదంతా కేవీ మీద నమ్మకమా? హృతిక్ భవిష్యత్ మీద భయమా?

- సాయిరాం